**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 17.03.2024 సమయం: 1810గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణలో గత ప్రభుత్వం పై వచ్చిన అవినీతి ఆరోపణల పై దర్యాప్తు చేయడం ద్వారా పారదర్శకమైన పాలన అందిస్తామని పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.**

**2.ఎలక్టోరల్ బాండ్స్ కు సంబంధించి సుప్రీంకోర్టు రిజిస్ట్రి డిజిటల్ రూపంలో ఇచ్చిన సమాచారాన్ని ఎన్నికల సంఘం ఈ రోజు తన వెబ్ సైట్ లో పొందుపర్చింది.**

**3. ఈ రోజు చేవెళ్ల ఎం.పి రంజిత్ రెడ్డి. ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.**

**4.తెలంగాణ-మహారాష్ట్ర చెక్ పోస్టు వద్ద తనిఖీలో ఐదు లక్షల 26 వేల రూపాయల నగదు పట్టుబడింది.**

సీఎం

-తెలంగాణలో గత ప్రభుత్వం పై వచ్చిన అవినీతి ఆరోపణల పై దర్యాప్తు చేయడం ద్వారా పారదర్శకమైన పాలన అందిస్తామని పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రజలకు సేవ చేస్తామని పునర్ ఉద్ఘాటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఈ రోజు హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ద మీడియా కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్రంలో నిజాం తరహా పాలనను నెలకొల్పేందుకు ప్రయత్నించారని, ప్రజాస్వామ్యాన్ని విస్మరించి, ప్రజల స్వేచ్ఛను హరించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీతో వంటగ్యాస్ పథకం, రైతుబంధు పథకం వంటి అనేక సంక్షేమ చర్యల గురించి ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు.

--ఎస్.డి.పి

**- EC ELECTORAL BONDS**

ఎలక్టోరల్ బాండ్స్ కు సంబంధించి సుప్రీంకోర్టు రిజిస్ట్రి డిజిటల్ రూపంలో ఇచ్చిన సమాచారాన్ని ఎన్నికల సంఘం ఈ రోజు తన వెబ్ సైట్ లో పొందుపర్చింది. www.eci.gov.in candidate పొలిటికల్ పార్టీ విభాగంలో ఈ సమాచారం చూడవచ్చు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం రాజకీయ పక్షాలు ఎలక్టోరల్ బాండ్స్ సమాచారాన్ని సీల్డ్ కవర్ లో అందజేసినట్టు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఆ సీల్డ్ కవర్లను అలాగే సుప్రీంకోర్టులో డిపాజిట్ చేసినట్టు తెలిపింది. ఈ నెల 15వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి...సుప్రీం రిజిస్ట్రి హార్డ్ కాపీలతో పాటు డిజిటైజ్డ్ రికార్డును పెన్ డ్రైవ్ లో చేర్చి సీల్డ్ కవర్ పంపించింది.

**--NSD**

**QUIT**

-బీఆర్ఎస్ చేవెళ్ల ఎం.పి రంజిత్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు పంపిన లేఖలో తమకు ఎం.పిగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని రంజిత్ రెడ్డి ఆ లేఖలో తెలిపారు.

**-PN**

**JOIN**

-బీఆర్ఎస్ శాసనసభ్యుడు దానం నాగేందర్ ఆ పార్టీని వీడి ఈ రోజు కాంగ్రెస్ లో చేరారు. ఇటీవల కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఆ పార్టీలో చేరిన మొదటి శాసనసభ్యుడు నాగేందర్.2009 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో నాగేందర్ మంత్రిగా సేవలు అందించారు. 2018లో బీఆర్ఎస్ లో చేరి ఖైరతాబాద్ నుంచి ఎన్నికయ్యారు. ఇటీవల ఎన్నికల్లోనూ ఆ పార్టీ తరఫున విజయం సాధించారు.

**-PN**

మోదీసభ

-జగిత్యాలలో రేపు జరిగే విజయసంకల్పసభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. గీత విద్యాలయం ప్రాంగణంలో మోదీ సభ ఏర్పాట్లను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు.

--పీటీసీ, జగిత్యాల జిల్లా

## APPOINTMENTS

-లోక్ సభ ఎన్నికల నియమావళి అమల్లోకి రావడానికి కొద్దిరోజుల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 37 కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించారు.ఈ నెల 14న ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ నిన్న ప్రకటన విడుదల చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి భార్య నిర్మలారెడ్డిని పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధ్యక్షురాలిగా నియమించారు. పటేల్ రమేష్ రెడ్డిని పర్యాటక అభివృద్ధి సంస్థ అధ్యక్షునిగా, ప్రీతమ్ ను ఎస్సీ కార్పొరేషన్ అధ్యక్షునిగా, శ్రీకాంత్ గౌడ్ ను బీసీ ఆర్థిక సంస్థ అధ్యక్షుడిగా, అన్వేష్ రెడ్డిని విత్తనాభివృద్ధి సంస్థ అధ్యక్షునిగా , ఎరవంత్ అనిల్ ను ఖనిజాభివృద్ధి సంస్థ అధ్యక్షునిగా , అలేఖ్య పుంజాలను సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలిగా నియమించారు.

--ఎస్.డి.పి

## BRS

-రాష్ట్రంలో బీఆర్ ఎస్ ను బలహీనపర్చేందుకు బీజేపీ, కాంగ్రెస్ అవగాహనతో పని చేస్తున్నాయని ఆ పార్టీ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణలో భవన్ లో ఈ రోజు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ..రెండు పార్టీల నాయకులు చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉందని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో పదేళ్లపాటు తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని ప్రధానమంత్రి

అనడాన్ని, బీఆర్ఎస్ నాయకత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

**--SHANKAR**

నగదు సీజ్

-పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల, నియమావళి అమల్లోకి రావడంతో మంచిర్యాల జిల్లాలో పోలీసులు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు.తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం వెంకట్రావు పేట్ చెక్ పోస్ట్ వద్ద పోలీసుల వాహన తనిఖీలో భాగంగా 5 లక్షల 26 వేల 560 రూపాయల నగదు ను సీజ్ చేసినట్లు కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్ తెలియజేశారు.

--మంచిర్యాల, పీటీసీ

ఖమ్మం

- ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు.ఎస్పీ సునీల్ దత్ తో కలిసి ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ... 16 లక్షల 23 వేల 814 మంది ఓటర్లు, 886 మంది సర్వీస్ ఓటర్లు, 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 10318 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 30389 మంది

దివ్యాంగులు ఉన్నారని, వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా ఇంటి నుంచే ఓటువేసే సౌకర్యం కల్పిస్తామన్నారు.

--పీటీసీ, ఖమ్మం.

మంచిర్యాల

-ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలని ... మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ కోరారు. లోక్ సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాలలో 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందినవారు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు పొందాలని తెలిపారు.

---పీటీసీ, మంచిర్యాల

ఆదిలాబాద్ :

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలంతో కలిసి ఈ రోజు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

--ఆదిలాబాద్, పీటీసీ

**లక్ష్మారెడ్డి**

-పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు విజయం కట్టబెట్టాలని ప్రజలు ధృడ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ నుంచి మల్కాజిగిరి స్థానంలో పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసంలో జరిగిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఇతర నియోజకవర్గ ప్రతినిధులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**--PTC**

**PM-SUMMIT**

- మహిళలు కనీసం ట్రాక్టర్లు కూడా నడిపితే ఒప్పుకోని సమాజం ఉన్న కాలాన్ని మార్చేందుకు తాను ఇటీవల గ్రామీణ బాలికలకు వ్యవసాయ సంబంధమైన డ్రోన్లు పంపిణీ చేశానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. నిన్న ఢిల్లీలో ఇండియాటుడే కాంక్లేవ్ లో మాట్లాడుతూ.. "నమో డ్రోన్ దీదీ యోజన" కింద గ్రామీణ స్వయంశక్తి సంఘాల మహిళలకు వెయ్యి డ్రోన్లు అందజేశానన్నారు. ఆర్థికంగా, సాంకేతిక పరిజానపరంగా సాధికారత కల్పించి బాధ్యత తీసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ...మహిళల్ని ఎంపిక చేస్తున్నదని తెలిపారు. గత పది ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం అప్పటి వరకు ప్రాధాన్యం క్రమంలో చివరవున్న వ్యక్తిని ప్రధానంగా తీసుకుని నూతన పరిపాలన విధానాన్ని అమలు చేసిందని నరేంద్రమోదీ తెలిపారు.

**--NSD**

**<u>HEADLINES</u>**